నేడు గోమారంలో కాముని గోనయ్య విగ్రహ ఆవిష్కరణ

మెదక్, జనవరి13 ప్రభాతవార్త:

నర్సాపూర్ నియోజకవర్గంలో సీనియర్ నాయకులు, శివ్వంపేట మండలం గోమారం గ్రామానికి చెందిన దివంగత కాముని గోనయ్య విగ్రహాన్ని ఈ నెల 14న శనివారం ఆయన స్వగ్రామమైన గోమారం గ్రామంలో నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డి, మెదక్ ఎమ్మెల్యే, జిల్లా పార్టీ అధ్యక్షులు పద్మాదేవేందర్‌రెడ్డిల చేతుల మీదుగా ఆవిష్కరించనున్నారు. ఈ మేరకు ఆయన కుమారుడు అక్కడి ఉప సర్పంచి కాముని శ్రీనివాస్ ముఖ్యులందరినీ ఆహ్వానించడం జరిగింది. గోమారం నుండి అనంతారం, నవాబుపేటకు వెళ్లే మార్గంలో స్వర్గీయ కాముని గోనయ్య విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. ఈ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముషీరాబాద్ ఎమ్మెల్యే ముటా గోపాల్, మెదక్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ హేమలత శేఖర్‌గౌడ్, ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, వైస్ ఎంపీపీ రామాకాంత్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, మండల పార్టీ అధ్యక్షులు రమణాగౌడ్, టీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు సుధీర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త

భోగి, సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ శరత్

సంగారెడ్డి బ్యూరో, జనవరి 13, ప్రభాతవార్త:

భోగి. సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ జిల్లా ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సూర్య భగవానుని గమనానిన బట్టి వచ్చే సంక్రాంతి పండుగ అంత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నదని పేర్కొన్నారు. కాలగమనంలో వచ్చే మంచి మార్పుకి సంకేతంగా సంక్రాంతి పండుగను జరుపుకుంటామని అన్నారు. సంక్రాంతి మూడు రోజుల పండగని భోగి, సంక్రాంతి, కనుమగా జరుపుకునే ప్రత్యేకత ఈ పండగదని అన్నారు. సూర్యనారాయణుడి కృపతో జిల్లా పాడిపంటలతో విలసిల్లుతూ, ప్రజలందరూ భోగ భాగ్యాలతో సుభిక్షంగా ఉండాలని కలెక్టర్ కోరారు. జిల్లా ప్రజలందరూ ఆనందోత్సాహాలతో పండుగ జరుపుకోవాలని, అందరి ముంగిళ్ళలో సంక్రాంతి శోభ వెల్లి విరియాలని, సంక్రాంతి అందరికీ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు తీసుకురావాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

పండుకు గ్రామాలకు వెళ్లే వారు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

చోరీల నియంత్రణకు పటిష్టమైన చర్యలు: సీపీ

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : సంక్రాంతి పండుగ దృష్ట్యా చోరీల నియంత్రణకు తగు చర్యలు చేపట్టడంతో పాటు ప్రజలను అప్రమత్తం చేస్తున్నామని సీపీ శ్వేత తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ రాత్రి వేళాల్లో వీధుల్లో గస్తీ ఏర్పాట్లు ముమ్మరం చేశామన్నారు. పోలీసు కమిషనరేట్ పరిధిలో ప్రజలు పండుగకు ఊర్లల్లోకి వెళ్లే వారు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దూర ప్రాంతాలకు వెళ్లే వారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలన్నారు. బీరువా తాళాలను ఇంట్లో ఉంచకుండా తమ వెంట తీసుకెళ్లాన్నారు. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలన్నారు. గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలన్నారు. వీలైనంత త్వరగా ప్రయాణం ముగించుకొని వచ్చేలా చూసుకోవాలన్నారు. పక్కంటి వారి ద్వారా ఇంటికి సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకోవాలన్నారు. రాత్రి వేళ అనుమానంగా కాలనీలో సంచరించే వారికి కదలికలను పోలీసులకు తెలియజేయాలన్నారు. సంక్రాంతి పండుగ రోజుల్లో ఇళ్లకు తాళం వేసి ఊర్లకు వెళ్లే వారు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రజలు పోలీసులకు సహకరిస్తే చోరీలను నియంత్రించడం చాలా సులభమన్నారు. పోలీసుల సలహాలు, సూచనలు పాటించి దొంగతనాల నివారణకు ప్రజలు సహకరించాలన్నారు.

నేటి నుంచి పాత పంటల జాతర

-డిడిఎస్ డైరెక్టర్ పివి సతీష్

విలేఖరులతో మాట్లాడుతున్న డిడిఎస్ డైరెక్టర్ సతీష్

జహీరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త: ఈ నెల 14వ తారీఖు నుంచి నియోజకవర్గంలోని మొగుడంపల్లి మండలంలోని జంగార్‌బోడి తండాలో 23వ పాత పంటల జాతరను ప్రారంభించనున్నట్లు డక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ డైరెక్టర్ పివి సతీష్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని పస్తాపూర్ గ్రామంలోని డిడిఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సతీష్ మాట్లాడుతూ గత 23 సంవత్సరాలుగా అలుపెరుగకుండా పాత పంటల జాతరను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సంవత్సరం చిరుధాన్య సంవత్సరంగా ప్రకటించిన నేపథ్యంలో ఆచరిస్తున్న ఈ పాత పంటల పండగ ప్రత్యేకమన్నారు. భారత దేశంలోఎవరు చేయనట్లుగా జీవవైవిధ్య తత్వాలని, సంస్కృతిని ప్రజానికం దగ్గర ఒక పండగ రూపంలో జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ ఏడు శాస్త్రవేత్తలతో, మేధావులతో విడివిడిగా కాకుండా అందరిని ఒకటే వేదికపైకి తీసుకువచ్చే రైతు విజ్ఞానం, శాస్త్ర విజ్ఞానం రెండింటిని పక్కపక్కనే పెట్టే ఒక కొత్త కలయికని సృష్టించామన్నారు. జీవవైవిధ్యంపై యూనివర్సిటీలో కాని, అకాడమిక్ సంస్థల కాని, ల్యాబరేటరీలో కాని పరిమితం చేయకుండా అది రైతుల వేదిక మీద వాళ్ల పొలంలో, వాళ్ల ఇండ్లలో కూడా చర్చించుకునేలా డిడిఎస్ వాతావరణాన్ని ప్రారంభిన ఘనత దక్కించుకుందన్నారు. పాత పంటల జాతరకు అతిథులుగా హైద్రాబాద్ ఐఐయంఆర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ పి సంజనరెడ్డి, యంబిబియస్ యండి ఇంటర్నల్ మెడిసిన్, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ రాజిబ్‌పాల్‌లు జాతరలో పాల్గొంటారన్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగా అందంగా అలంకరించిన విత్తనాలతో కూడి ఎడ్ల బండ్లపై ఊరూర తిరుగూత పంటలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ జారతను నిర్వహిస్తామన్నారు.

మిషన్ భగీరథ పైప్‌లైన్ లికేజ్

హైవే రోడ్డు పక్కన భగీరథ పైప్‌లైన్ లీకేజీతో వృథాగా పోతున్న నీళ్ల దృశ్యం

అల్లాదుర్గం, జనవరి 13, ప్రభాతవార్త: మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలంలోని ముప్పారం చౌరస్తా వద్ద 161వ జాతీయ రహదారి ప్రక్కన మిషన్ భగీరథ పైప్‌లైన్ నుండి గత రెండు, మూడు నెలలుగా నీళ్ళు లికేజీ అవుతున్నాయి. అయిన అధికారులు ఇప్పటివరకు పట్టించుకోకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మంచి నీరు అందించాలనే ఉద్దేశ్యంతో ప్రతి గ్రామంలో ప్రతి ఇంటింటికి మంచినీటిని సరఫరా చేస్తుంది. అయినప్పటికి అధికారుల నిర్లక్ష్యం వలన మంచినీరు కలుషి తమై ప్రజలు అనారోగ్యానికి గురైయ్యే ప్రమాదం ఉందని వారు ఆరోపిస్తున్నారు. ఈ పైప్ లైన్ లికేజీ వలన పైప్ చుట్టూ నీరు నిలువ ఉండి తిరిగి నీళ్ళు కలుషితమై పైప్‌లోకి వెళ్తున్నాయని, ఇవే నీరు గ్రామాలకు సరఫరా చేయడంవ లన ప్రజలు అనారోగ్య భారిన పడుతున్నారు. 161వ జాతీయ రహదారి ప్రక్కన మిషన్ భగీరథ నీటిపైప్‌లైన్ లీకేజీ అవుతూ కలుషితమవుతున్న విషయాన్ని సంబంధిత అధికా రుల దృష్టికి తీసుకుపోయిన వారు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని పల్లెగడ్డ గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎన్నో సందర్భాలలో మిషన్ భగీరథ అధికారులకు మం చినీటిని కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసినప్పటికి కిందిస్థాయి అధికారులు ఏలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపనలు ఉన్నా యి.

ఇండియన్ నేవీతో ఐఐటిహెచ్ అవగాహన ఒప్పందం

సంగారెడ్డి బ్యూరో, జనవరి 13, ప్రభాతవార్త: జాతీయ భద్రతకు సహకరించే అవకాశం లభించడం సంతోషకరమని ఐఐటి హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిఎస్ మూర్తి అన్నారు. శుక్రవారం ఐఐటి హైదరాబాద్‌లోని కార్యాలయంలో ఇండియన్ నేవితో ఐఐటి హైదరాబాద్ ఎంవోయులపై సంతకాలు చేశారు. వైస్ ఆడ్మిలర్ సందీప్ నైతానీ ప్రతినిధ్యం వహిస్తున్న ఇండియన్ నేవితో ఐఐటి హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిఎస్ మూర్తి ఒంవోయుపై సంతకం చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మూర్తి మాట్లాడుతూ ఇండియన్ నేవి ఐఐటి హైదరాబాద్ మధ్య ఒప్పందం రెండు సంస్థల మధ్య దీర్ఘకాలిక సహకారానికి మార్గం సుగమం చేస్తుందన్నారు. ఇది విద్యాపరమైన సహకారాన్ని ప్రోత్సహిస్తుందని రక్షణకు సంబంధించిన సంకేతికతలపై సాస్త్రీయ అవగాహన పెంపొందించుకుంటుందని అన్నారు.

కంటి వెలుగు శిబిరాలను ప్రణాళికలతో

ముందస్తు ఏర్పాట్లు చేయాలి

అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్

మెదక్ , జనవరి13 ప్రభాతవార్త: ఈ నెల 18వ తేదీ నుండి ప్రతిష్టాత్మ కంగా నిర్వహించనున్న రెండవ విడత కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చక్కటి ప్రణాళికతో ముందస్తు ఏర్పాట్లను పర్యవేక్షించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ మండల ప్రత్యేకాధికారులకు సూచించారు. శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో కంటి వెలుగు నిర్వహణ ఏర్పాట్లపై దిశా నిర్దేశంచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 18వ తేదీ నుండి 31వ తేదీ వరకు ప్రతి మండలంలో 5 నుండి 6 శిబిరాలను ఏర్పాటు చేయనున్నామని, ఇట్టి శిబిరాల నిర్వహణపై ముందస్తుగా ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. శిబిరాల నిర్వహణ బాధ్యత మండల వైద్యాధికారులదే అన్నారు. షెడ్యూల్ ప్రకారం శిబిరాలు ఏర్పాటు చేయు ప్రాంతాలు ముందుగానే సందర్శించి శిబిరం ఏర్పాటుకు భవనం అనుకూలంగా ఉందా, కనీస సౌకర్యాలు ఉన్నాయా పరిశీలించి తగు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. జనాభాను బట్టి ఒక్క ప్రాంతంలో 3, 4 రోజులు శిబిరాలు కొనసాగుతాయని, ఏ రోజు ఏ ప్రాంతం నుండి ఎంత మంది రావాలో ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, స్వయం సహాయక సభ్యులు ప్రజలకు అవగాహన కలిగించి కంటి పరీక్షలు చేయించుకునేలా ప్రోత్సహించాలన్నారు. శిబిరానికి వచ్చేటప్పుడు తప్పనిసరిగా ఆధార్‌కార్డు, ఫోన్ నెంబర్ తీసుకురావాలని తెలపాలని సూచించారు. ప్రిస్క్రిప్షన్ రాసిన వారికి పక్షం రోజుల్లో కంటి అద్దాలు అందజేస్తామని, ఉదయం 9 గంటల నుండి 4 గంటల వరకు కంటి పరీక్షలు నిర్వహించాలని సూచించారు. సర్జరీ అవసరమైన వారికి రెఫర్ చేయాలని సూచించారు. గ్రామాలలో శిబిరాల నిర్వహణ తేదీకి సంబంధించి ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో పాటు, చాటింపు వేయించాలన్నారు. ప్రత్యేక గ్రామ సభలు, వార్డుల్లో సభలు ఏర్పాటు చేసి సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు కౌన్సిలర్లను, ప్రజాప్రతినిధులు భాగస్వాములను చేయాలని సూచించారు. శిబిరాలకు అవసరమైన ప్రాంతాల్లో పోలీసులు, స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారుల సహకారం తీసుకోవలసిందిగా సూచించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే జిల్లా వైద్యాధికారిని సంప్రదించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి చందు నాయక్, డీపీవో రాజేంద్రప్రసాద్, మండల ప్రత్యేకాధికారులు జయరాజ్, శ్రీనివాస్, విజయ శేఖర్‌రెడ్డి, శ్రీనవాస్‌రావు, కేశారం, కృష్ణమూర్తి, బ్రహ్మాజీ, విజయలక్ష్మీ, ఇందిర, నాగరాజు, కరుణ, ఆశాకుమారి, నర్సయ్య, రజిని, భీమయ్య, డాక్టర్ సుమిత్ర, డాక్టర్ నవీన్, 40 బృందాల అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్

చైనా మాంజా ప్రాణాంతకం

మార్కెట్‌లో అమ్ముతున్న మాంజా

ప్రజలకు ముప్పుపై కనువిప్పు కలగాలి

ప్రమాదాలకు కారణమవుతున్న వైనం

**రామాయంపేట మున్సిపాలిటీ, జనవరి 13, ప్రభాతవార్త ఃఃః

వక్ఫ్ భూములను కాపాడాలని వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

వక్ఫ్ భూములను కాపాడాలి

టేక్మాల్, జనవరి 13, ప్రభాతవార్త: వక్ఫ్ భూములను కాపాడాలని తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మెన్ మహ్మద్ సమినూల్లా ఖాన్‌కు మెదక్ జిల్లా టేక్మాల్ వక్ఫ్ భూములను పరిరక్షణ కమిటీ అధ్యక్షులు యంఏ సలీమ్ వినతి పత్రం అందజేశారు. టేక్మాల్ కొందరు ఆక్రమార్కులు వక్ఫ్ భూమి సర్వే నంబర్ 1942, 1944,1945,1948,1949ల్లో అన్యాక్రాంతం చేసి ఆక్రమంగా సృష్టి వెంచర్ నిర్మాణం చేపట్టారని, వక్ఫ్ ట్రీబినల్ లో కేసు విషయం ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈద్గాకు సంబంధించిన 1930 వివరాలను ఆయనకు వివరించారు. చైర్మెన్ మహ్మద్ సమినూల్లా ఖాన్ స్పందిస్తూ వక్ఫ్ భూములను కాపాడుతామని ఆక్రమంగా వేసిన వెంచర్‌పై సమాగ్ర విచార చేసి చర్య తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఇందులో టేక్మాల్ మండల మాజీ జడ్పీటీసీ సభ్యులు మోక్తార్, మండల వక్ఫ్ కమిటీ సభ్యులు జావీద్‌అలీ, షోకత్, కిఫాయిత్, అజీజ్, తస్లీమ్, ఫారుక్ ఫెరోజ్, మూర్తుజా, తౌసీక్, గులాం అహ్మద్‌లున్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేస్తున్న దృశ్యం

మెదక్ మున్సిపాలిటీ, జనవరి 13 ప్రభాతవార్త: పట్టణంలోని బాలికల కళాశాలలో గురువారం సంక్రాంతి పండుగ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రిన్సిపాల్ విజయలక్ష్మీ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ విద్యారంగ సమస్యల పరిష్కారానికి, సమాజంలో మార్పుకోసం పోరాటం చేస్తూ విద్యార్థుల్లో చైతనం తేవడానికి కృషి చేస్తుందన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ మాట్లాడుతూ చదువుల్లోనేకాకుండా అమ్మాయిలు అన్నిరంగాల్లో ముందుం డాలన్నారు. ముగ్గుల పోటీలను జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎస్ఎఫ్ఐ ఆడపిల్లను పుట్టనిద్దాం.. ఎదగనిద్దాం.. చదవనిద్దాం నినాదంతో ముందుకు వెళ్తుందన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి అజయ్ కుమార్, కృపాలత, మానస, శ్రీజ, కళాశాల విద్యార్థినిలు పాల్గొన్నారు.

టేక్మాల్‌లో ముగ్గుల పోటీలు..

విజేతలకు బహుమతులను అందజేస్తున్న దృశ్యం

టేక్మాల్, జనవరి 13, ప్రభాతవార్త: సంక్రాంతి పండగను పురస్కరించుకొని టేక్మాల్‌లో సర్పంచ్ సుప్రజభాస్కర్ ఆధ్వర్యంలో శుక్రవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ముగ్గుల పోటీలకు విద్యార్థినిలు, మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుప్రజ మాట్లాడుతూ సంక్రాంతి అందరి జీవితాల్లోన వెలుగులు నింపాలన్నారు. మహిళలు వారు ఎంచుకున్న లక్ష్యలకు చేరుకోవాలన్నారు. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన గొవిందలావణ్య, సుబేధర్ నికిత,జ్యోతి, అఖిల, సునీత, మమతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఎంపిపి అధ్యక్షురాలు చింత స్వప్నరవి, మండల పార్టీ అధ్యక్షులు వీరప్ప, జాగృతి జిల్లా అధ్యక్షురాలు మల్లిక, మాజీ ఎంపిటీసీ సిద్దయ్య, కల్పన, సత్యం, సలోద్దిన్ విష్ణు, సాయిలు, గణేష్,బాలు,శివలు పాల్గొన్నారు.

బ్యాట్మెంటన్ విజేతలను అభినందించిన కళాశాల బృందం

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

రామాయంపేట, జనవరి 13, ప్రభాతవార్త : రామాయంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న ఇద్దరు విద్యార్థులు బ్యాట్మెంటన్ పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచారు. ఇటీవల రామాయంపేట పోలీస్ సర్కిల్ పరిధిలోని ఐదు మండలాలకు చెందిన క్రీడాకారులు బ్యాట్మెంటన్ పోటీలలో పాల్గొన్నారు. అందులో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన బి.కళ్యాణి, కె.కళ్యాణి పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా వారిని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణారెడ్డి అభినందించారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల స్పోర్ట్స్ ఇంచార్జ్ బాలాగౌడ్, అధ్యాపకులు మల్లేశం, బాబురావు, శ్రీనివాస్, నర్సింలుగౌడ్, ఆంజనేయులు, నరేందర్‌రెడ్డి, శ్రీనివాస్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు ప్రదానం

రామాయంపేట, జనవరి 13, ప్రభాతవార్త : జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని రామాయంపేట సర్కిల్ పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, ఫుట్‌బా పోటీల్లో విజేతలకు శుక్రవారం బహుమతులు ప్రదానోత్సవం నిర్వహించారు. రామాయంపేట ప్రభుత్వ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. క్రికెట్ ట్రోపి విజేతగా రామాయంపేట పోలీస్ సర్కిల్ టీం తరపున సీఐ చంద్రశేఖర్‌రెడ్డి, రన్నర్‌గా నిజాంపేట క్రికెట్ టీం తరపున దేవరాజుయాదవ్ టీంలు బహుమతులు అందుకున్నారు. బ్యాడ్మింటన్ డబుల్స్ పోటీల్లో విజేతలుగా పోలీస్ కానిస్టేబుల్ యాదగిరి, ఉపాధ్యాయుడు మన్నె గోపాల్, రన్నర్లుగా సీఐ చంద్రశేఖర్‌రెడ్డి, ఉపాధ్యాయుడు శ్రీనివాసులు నిలిచారు. బ్యాడ్మింటన్ బాలికల డబుల్స్ పోటీల్లో బడియారం టీం విజేతగా నిలవగా, రామాయంపేట పోలీస్ సర్కిల్ టీం రన్నర్ బహుమతి గెలుపొందింది. ఫుట్బాల్ పోటీల్లో యువజ్యోతి టీం విజేతగా నిలువగా, బీసీ హాస్టల్ రామాయంపేట టీం రన్నర్‌గా నిలిచింది. పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, ఎస్పీ రోహిణి ప్రియదర్శినిలు ట్రోఫీలతోపాటు మెడల్స్ అందజేశారు. గెలుపొందిన వారికి వారు శుభాకాంక్షలు తెలిపారు.

'కంటి వెలుగు'ను విజయవంతం చేద్దాం

ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి, ఎంపిపి మంజుల, జడ్పిటిసి మేఘమాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు రమేష్

కొల్చారం, జనవరి 13 ప్రభాతవార్త: సమిష్టి కృషితో కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి, ఎంపీపీ మంజుల, జెడ్పీటీసీ మేఘమాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు రమేష్ అన్నారు.శుక్రవారం కొల్చారంలోని మండల పరిషత్ కార్యాలయంలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమ నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మదన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ నెల 18వ తేదీ నుంచి మేనెల 17వ తేదీ వరకు 100 రోజులు కంటి వెలుగు శిబిరాలను మండలంలోని 21 గ్రామ పంచాయతీల్లో నిర్వహిస్తారని తెలిపారు. మండల వైద్యాధికారి రమేష్‌నాయక్ మాట్లాడుతూ వైద్య శిబిరాల్లో కంటి పరీక్షలు చేసి దగ్గరి చూపు, దూరపు చూపు కలవారికి వెంటనే కంటి అద్దాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, ఎంపీపీ మంజుల, జెడ్పీటీసీ మేఘమాల మాట్లాడుతూ వైద్య శిబిరం ఏర్పాటుకు భవనం అనుకూలంగా ఉందా, కనీస సౌకర్యాలు ఉన్నాయా పరిశీలించి తగు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. జనాభాను బట్టి ఒక ప్రాంతంలో 3, 4 రోజులు శిబిరాలు కొనసాగుతాయని, ఏ రోజు ఏ ప్రాంతం నుండి ఎంత

మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

ఫోటో4:

మందిరావాలో ఆశావర్కర్లు, ఏఎన్ఎంలు, స్వయం సహాయక సభ్యులు ప్రజలకు అవగాహన కలిగించి కంటి పరీక్షలు చేయించుకునేలా ప్రోత్సహించాలన్నారు.శిబిరానికి వచ్చేటప్పుడు తప్పనిసరిగా ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ తీసుకురావాలని తెలపాలని సూచించారు. ప్రిస్క్రిప్షన్ రాసిన వారికి పక్షం రోజుల్లో కంటి అద్దాలు అందజేస్తామని, ఉదయం 9 గంటల నుండి 4 గంటల వరకు కంటి పరీక్షలు నిర్వహించాలని సూచించారు. సర్జరీ అవసరమైన వారికి రెఫర్ చేయాలని సూచించారు. గ్రామాలలో శిబిరాల నిర్వహణ తేదీకి సంబంధించి ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో పాటు, చాటింపు వేయించాలన్నారు. ప్రత్యేక గ్రామ సభలు, వార్డుల్లో సభలు ఏర్పాటు చేసి సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు భాగస్వాములను చేయాలని సూచించారు. అవసరమైన చోటు పోలీసులు, అధికారుల సహకారం తీసుకోవలసిందిగా సూచించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే జిల్లా వైద్యాధికారిని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ చంద్రశేఖర్‌రావు, నర్సాపూర్ ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, ఎంపీడీవో ప్రవీణ్, జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్, దేవన్నగారి శేఖర్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గౌరీశంకర్, వడ్ల ప్రభాకర్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్లు, వైద్య సిబ్బంది, గ్రామ కార్యదర్శులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్‌లో బ్యాటింగ్ చేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

రంగంపేటకు ఇండోర్, అవుట్‌డోర్

స్టేడియాలు మంజూరు చేస్తాం : ఎమ్మెల్యే

కొల్చారం, జనవరి 13 ప్రభాతవార్త: మండల పరిధిలోని రంగంపేట గ్రామానికి రెండు ఎకరాల్లో 2 కోట్ల 50 లక్షల రూపాయలతో ఇండోర్, అవుట్‌డోర్ స్టేడియాలు మంజూరు చేస్తామని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రంగంపేట గ్రామంలో క్రికెట్ టొర్నమెంట్ ప్రీమియం లీగ్ సీజన్-2ను ఆయన ప్రారంభించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రీమియర్ లీగ్ క్రికెట్ టొర్నమెంట్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా క్రీడాకారులు ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ముందుగా జ్యోతి ప్రజ్వలనచేసి క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మదన్‌రెడ్డి టాస్ వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి బ్యాటింగ్ చేసి యువకులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేత వాకిటి శిశిధర్‌రెడ్డి, ఎంపీపీ మంజుల, జెడ్పీటీసీ మేఘమాల, పార్టీ మండల అధ్యక్షులు రాంపల్లి గౌరీశంకర్ గుప్త, జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్, నర్సాపూర్ ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, సర్పంచి బండి సుజాత రమేష్, ఎంపీటీసీ గోకని మాధవి రాజాగౌడ్, సొసైటీ చైర్మన్ చిన్నారం ప్రభాకర్, ఉప సర్పంచి మచ్చ శ్రీనివాస్, కొమ్ముల రవీందర్‌గౌడ్, చిట్కుల సురేష్, దుర్గేష్‌గౌడ్, గండ్ల కృష్ణ, సాయాగౌడ్, ఉప్పరి సంగమేశ్వర్, సత్యాగౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి : ఎంపిపి

చిన్నశంకరంపేట, జనవరి 13, ప్రభాతవార్త: దృష్టి లోపాలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కంటివెలుగు పథకాన్ని ప్రవేశపెట్టిందని ఎంపీపీ బాగ్యలక్ష్మీరెడ్డి అన్నారు. శుక్రవారం చిన్నశంకరంపేట పట్టణంలో నిర్వహించిన కంటి వెలుగు అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ 18వ తేది నుండి కంటి వెలుగు ప్రారంభం అవుతుందని, గ్రామాల్లో కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ప్రభుత్వం ఉచితంగా శస్త్రచికిత్సలు అందిస్తుందన్నారు. మండల ప్రజలు కంటి వెలుగు ద్వారా దృష్టి లోపాలను వసరించుకోవాలని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజేశ్వర్‌రావు, జడ్పీటీసీ సభ్యురాలు మాధవి, మండల ప్రత్యేక అధికారి విజయశేఖర్‌రెడ్డి, ఎంపీడీవో గణేష్‌రెడ్డి, ఎంపీవో గిరిధర్‌రెడ్డి, వైద్యాధికారి సాయి సిందూ, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు పాల్గొన్నారు.

ఈటెల రాజేందర్ సమక్షంలో బిజెపిలో చేరికలు



ఈటెల రాజేందర్ సమక్షంలో బిజెపిలో చేరిన చిప్పల్‌తుర్తి గ్రామస్తులు

నర్సాపూర్, జనవరి 13, ప్రభాతవార్త: మండల పరిదిలోని చిప్పల్‌తుర్తి గ్రామానికి చెందిన పలువురు నాయకులు వార్డు సభ్యులు, నాయకులు సురేశ్ గౌడ్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని హుజూరాబాద్ ఎమ్మెల్యే బిజెపి చేరికల కమిటీ చైర్మన్ ఈటెల రాజెందర్ సమక్షంలోబిజెపి పార్టీలో పలువురు నాయకులు, వార్డు సభ్యులు చేరారు. ఈ మేరకు కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు చెందిన పలువురు బిజెపిలో చేరగా వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ వాల్దాస్ మల్లేస్‌గౌడ్, బిజెపి రాష్ట్ర నాయకులు నర్సాపూర్ మున్సిఫల్ చైర్మన్ మురళీయాదవ్, నర్సాపూర్ మండల అధ్యక్షులు నర్సింహారావునాయక్, మండల బిజెవైఎం అధ్యక్షులు పోతరాజు అనిల్, మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు కుమార్, మండల ప్రధాన కార్యదర్శి సురేశ్, బిజెవైఎం కార్యదర్శి రాజేశ్, చిప్పల్‌తుర్తి గ్రామ భూత్ అధ్యక్షులు రాంచందర్, నారాయణపూర్ భూత్ అధ్యక్షులు దుర్గాప్రసాద్, గూడెంగడ్డ భూత్ అధ్యక్షులు నర్సింలు, చిప్పల్‌తుర్తి గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి

మున్సిపల్ కమిషనర్ వెంకట్‌గోపాల్

నర్సాపూర్, జనవరి 13, ప్రభాతవార్త: కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నర్సాపూర్ మున్సిపల్ కమిషనర్ వెంకట్ గోపాల్ పేర్కొన్నారు.శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో కంటి వెలుగు కార్యక్రమంపై కౌన్సిలర్లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్ గోపాల్ మాట్లాడుతూ వార్డులవారీగా కంటి వెలుగు కార్యక్రమం నిర్వహిస్తారన్నారు. ఈ కంటి వెలుగు కార్యక్రమం 30వ తేదీ నుండి మే 4వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నయిముద్దీన్, కౌన్సిలర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యువకులకు క్రికెట్ కిట్‌లు అందజేత

కొల్చారం, జనవరి 13 ప్రభాతవార్త:

మండల పరిధిలోని సంగాయిపేట గ్రామంలో శుక్రవారం సంగాయిపేట ప్రీమియర్ లీగ్ సీజన్-2 క్రికెట్ టొర్నమెంట్‌లో భాగంగా కౌడిపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యెళ్లగారి శ్రీనివాస్‌రెడ్డి సంగాయిపేట గ్రామ యువకులకు క్రికెట్ కిట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక, శారీరక దారుఢ్యానికి ఎంతగానో దోహపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దర్జి రాజు, సీనియర్ నాయకులు వంజరి రాజు తదితరులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేస్తున్న పద్మాదేవేందర్‌రెడ్డి

రైతులకు ప్రభుత్వం పెద్దపీట : ఎమ్మెల్యే

చిన్నశంకరంపేట, జనవరి 13, ప్రభాతవార్త: దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం చిన్నశంకరంపేట మండలం జంగరాయి గ్రామంలో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన ఎరువుల గోదాములను ప్రారంభించారు. అలాగే జంగరాయిగ్రామం నుండి చిన్నశంకరంపేట వరకు నిర్మించనున్న బీటి రోడ్డు నిర్మాణ పనులకు ఆమె శంఖుస్థాపన చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ యాసంగి సీజన్‌లో కేంద్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయకపోయిన ముఖ్యమంత్రి కొనుగోలు చేశారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 166 కోట్లతో కల్లాలను ఏర్పాటు చేయగా కేంద్ర ప్రభుత్వం ఆ డబ్బులను తిరిగి వెనక్కి ఇవ్వాలనడం సిగ్గుచేటన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని ఎక్కడ ఆరబెడుతారని ఆమె కేంద్రాన్ని ప్రశ్నించారు. అనంతరం వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులను అందించారు. కార్యక్రమంలో డీఈ పాండురంగారెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు పట్లోరి మాధవి, ఎంపీపీ భాగ్యలక్ష్మీరెడ్డి, భారాస పార్టీ మండల అధ్యక్షుడు పట్లోరి రాజు, మండల సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పూలపల్లి యాదగిరి, సర్పంచ్‌లు జ్యోతి, రాజిరెడ్డి, చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి,వైస్ చైర్మన్ క్రిష్ణాగౌడ్,మాజీ సర్పంచి కుమార్‌గౌడ్, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులు లేబర్ కార్డును తీసుకోవాలి

చిన్నకోడూరు, జనవరి 13, ప్రభాతవార్త : మండల పరిధిలోని పెద్దకోడూరులో భవన నిర్మాణ సెంట్రింగ్ కార్మికుడు రాజు మరణించడంతో బిఎన్ఆర్ఎస్ ప్రతినిధులు శుక్రవారం బాధిత కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం రూ. 7 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు తోట్ల పర్శరాములు, చిన్నకోడూరు మండల భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్ యక్షులు చెరుకు నారాయణ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు ప్రతి ఒక్కరూ లేబర్ కార్డును తీసుకోవాలన్నారు. లేబర్ కార్డు తీసుకుంటే కార్మికుల కుటుంబాలకు మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జీలరా చంద్రం, నీలం మల్లేశం, బోదాసు యాదగిరి, గోల్కొండ రవి, నరబోయిన ఎల్లం, ఇట్టబోయిన రవి, కె.బాలయ్య తదితరులు తలకొంత ఆర్థిక సహాయం అందించారు.

పేదలకు వరం సిఎం సహాయనిధి : ఎమ్మెల్యే

కంగ్టి, జనవరి 13 ప్రభాతవార్త: ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం లాంటిదని నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కంగ్టి మండల పరిధిలోని ఎంకేమోరి గ్రామానికి చెందిన రామప్ప కుమారుడు సంజీవ్‌కు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ.15 వేల విలువ చేసే చెక్కును క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం లాంటిదని, పేద ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ తమ తల్లిదండ్రులకు కంటి పరీక్షలు చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి అంబదాస్ పాటిల్, మారుతిరెడ్డి పాల్గొన్నారు.

రాజాగౌడ్ తల్లి నర్సమ్మను పరామర్శించిన ఎమ్మెల్యే

కొల్చారం, జనవరి 13 ప్రభాతవార్త: మండల పరిధిలోని రంగంపేట గ్రామానికి చెందిన ఎంపీటీసీ గోకని మాధవి రాజాగౌడ్ తల్లి నర్సమ్మను శుక్రవారం నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి పరామర్శించారు. గత కొద్దిరోజుల క్రితం నర్సమ్మకు మోకాళ్ల ఆపరేషన్ జరగగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి వారి ఇంటికి చేరుకొని పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు వాకిటి శిశిధర్‌రెడ్డి, ఎంపీపీ మంజుల, జెడ్పీటీసీ మేఘమాల, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాంపల్లి గౌరీశంకర్ గుప్త, జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్, నర్సాపూర్ ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, గ్రామ సర్పంచి బండి సుజాత రమేష్, ఎంపీటీసీ గోకని మాధవి రాజాగౌడ్, సొసైటీ చైర్మన్ చిన్నారం ప్రభాకర్, ఉప సర్పంచి మచ్చ శ్రీనివాస్, కొమ్ముల రవీందర్‌గౌడ్, చిట్కుల సురేష్, దుర్గేష్‌గౌడ్, గండ్ల కృష్ణ, సాయాగౌడ్, ఉప్పరి సంగమేశ్వర్, సత్యాగౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

చిన్నశంకరంపేట, జనవరి 13, ప్రభాతవార్త: మండల పరిధి జంగరాయి గ్రామానికి చెందిన శ్యాం, వెంకట్‌లు అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఇదే గ్రామానికి చెందిన దుర్గారెడ్డి రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి బాధిత కుటుంసభ్యులు పరామర్శించారు. ఆమె వెంట జడ్పీటీసీ సభ్యురాలు మాదవి, ఎంపీపీ భాగ్యలక్ష్మీరెడ్డి, సర్పంచి జ్యోతి తదితరులున్నారు.

మద్యం తాగి వాహనాలు నడపరాదు

పెద్దశంకరంపేట, జనవరి 13 ప్రభాతవార్త: మద్యం తాగి వాహనాలు నడపవద్దని పోలీసులు, కేఎన్ఆర్ ప్రాజెక్ట్‌నిర్వహణ ఆధ్వర్యంలో వాహనదారులకు కోలపల్లి గ్రామ టోల్ ప్లాజా వద్ద 161వ జాతీయ ప్రధాన రహదారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా ట్రక్కులు, భారీ వాహనాలు వెనకనుండి వచ్చే వాహనాలను గుర్తించేందుకు వీలుగా రెట్రో రెఫ్లెక్టివ్ రేడియంను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఇందులో పోలీసులు, రహదారి సిబ్బంది పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్న పోలీసులు

కరపత్రం విడుదల చేస్తున్న ఎమ్మార్పిఎస్ టీఎస్ నాయకులు

దళితబంధు పేదలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి

ఎమ్మార్పీఎస్ టీఎస్ మండల అధ్యక్షుడు రాజేందర్ మాదిగ

రామాయంపేట, జనవరి 13, ప్రభాతవార్త : దళితబంధు నిరుపేదలైన దళితులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ మండల అధ్యక్షులు రాజేందర్‌మాదిగ అన్నారు. శుక్రవారం రామాయంపేటలో అంబేద్కర్ విగ్రహం వద్ద కరపత్రం రిలీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కేసీఆర్ దళితబంధు పథకాన్ని ప్రవేశపెట్టారని, ఒకేసారి ఒక దళిత కుటుంబానికి రూ. 10 లక్షలు ఇచ్చి ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేశారని, ఈ పథకాన్ని స్వాగతిస్తున్నామన్నారు. కానీ దీని అమలు విషయంలో అనేక చీకటి కోణాలు కనిపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన వారిని గుర్తించి జనాబా దామాషా ప్రకారం దళితబంధు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లాస్థాయి కలెక్టర్ అధ్యక్షతన కమిటీని ఏర్పాటుచేయాలని, ప్రభుత్వ అధికారులతో లబ్దిదారులను ఎంపిక చేసేలా రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలు విడుదల చేయాలని, దళితబంధు పథకం దళిత సంఘాల చేత అధ్యయనం చేయాలని, దళితబంధు పథకం ఆన్‌లైన్‌లో అప్లై చేసుకోవడానికి మార్గదర్శకాలు ప్రభుత్వం ఏర్పాటు చేయాలిన ఆయన పలు డిమాండ్లు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు ప్రవీణ్, అధికార ప్రతినిధి నవీన్, సలహాదారులు సిద్దరాములు, కమిటి సభ్యులు మహేష్, రమేష్, పురుషోత్తం, విజయ్, రాకేష్, ప్రదీప్, నవీన్‌కుమార్ తదతరులు పాల్గొన్నారు.

సంక్రాంతి సంబురాలు....ముగ్గుల పోటీలు

బహుమతులు అందుకుంటున్న మహిళలు

**

విద్యార్థులు శ్రద్ధగా చదువుకుని ఉత్తమ మార్కులు సాధించాలి

మంత్రి హరీష్‌రావు రాసిన ఉత్తరం స్ఫూర్తిదాయకం

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :

మంత్రి రాసిన ఉత్తరాన్ని చదువుతున్న తల్లి, విద్యార్థి

పదోతరగతి విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని మంచి మార్కులు సాధించాలని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు పంపిన ఉత్తరాలు ఇటు విద్యార్థులో తల్లిదండ్రుల్లో ఆనందం.. స్ఫూర్తిని నింపుతున్నాయి. సిద్దిపేట నియోజకవర్గంలో పదో తరగతి విద్యార్థులకు బిడ్డ మంచిగ చదువుకోవాలని ఇప్పటికే మంత్రి హరీష్‌రావు ఉత్తరాలు పంపారు. మంత్రి పంపిన ఉత్తరాలు చదివి విద్యార్థులు, తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి హరీష్‌రావు పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని జిల్లాస్థాయిలో ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో సమీక్షా సమావేశాలు నిర్వహించారు. మంత్రి ఉత్తరం తల్లిదండ్రుల్లో..విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపుతుంది. మంత్రి ఆశయం మేరకు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషిచేస్తామని విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు. ఈ మేరకు నారాయణరావుపేట మండలం గుర్రాలగొంది గ్రామంలో మంత్రి రాసిన ఉత్తరాలు అందడంతో పదో తరగతి విద్యార్థులు, తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

రసవత్తరంగా సాగుతున్న క్రికెట్ పోటీలు

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న సిఐ

సిద్దిపేట రూరల్, జనవరి 13, ప్రభాతవార్త : మానసిక ప్రశాంతత.. ఆటో కార్మికుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయడానికి మంత్రి తన్నీరు హరీష్‌రావు సూచనమేరకు ఆటో కో-ఆపరేట్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని స్టేడియంలో క్రికెట్ మ్యాచ్‌లు జరుగుతున్నాయి. రెండు రోజు లుగా జరుగుతున్న ఆటో కార్మికుల క్రికెట్ పోటీలు రసవత్తరంగా సాగుతు న్నాయి. ఈ సందర్భంగా రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ సభ్యులు పాలసాయి రాం మాట్లాడుతూ ఆటో కార్మికులకు వారి కుటుంబాలు ఎంతో ఆత్మ విశ్వాసంతో బ్రతకాలనే ఆటో కో-ఆపరేట్ సొసైటీ ఏర్పాటు చేశారన్నారు. పట్టణ వన్ టౌన్ సీఐ భిక్షపతి, టూ టౌన్ సీఐ రవికుమార్‌లు క్రీడా నైపుణ్యం, మెలకువలు, సూచనలు తెలియజేశారు.

గ్రామీణ క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో రాణించాలి

-ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు కృష్ణయాదవ్

కబడ్డీ క్రీడాకారులతో కృష్ణయాదవ్ తదితరులు

మర్కుక్, జనవరి 13 (ప్రభాతవార్త): గ్రామీణ క్రీడాకారులు జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించి జిల్లాకు, గ్రామానికి మంచి గుర్తింపు తీసుకురావాలని ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు కృష్ణయాదవ్ తెలిపారు. మండల పరిధిలోని దామరకుంట ఏకలవ్య కబడ్డీ క్రీడాకారులకు శుక్రవారం ఆయన సొంత ఖర్చుతో కబడ్డీ కిట్‌లను, క్రీడా దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో దుద్దెడలో 15, 16 తేదీల్లో నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలకు దామరకుంట ఏకలవ్య కబడ్డీ క్రీడాకారులు పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాయత్రిబాల్‌నర్సయ్య, కబడ్డీ క్లబ్ ప్రధాన కార్యదర్శి అంగడి నరేంద్రబాబు, ఉపాధ్యక్షుడు పత్తిబాబు, నాయకులు దేవి రమేష్, ఉప సర్పంచ్ ఆంజనేయులు, కార్యదర్శి మహేష్‌యాదవ్, సందీప్‌యాదవ్, సభ్యులు వెంకటేష్,గ్రామస్థులు భిక్షపతి, భానుచందర్, కనకయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ మాలపల్లి గ్రామ మహిళా కమిటీ



కాంగ్రెస్ పార్టీ మాలపల్లి గ్రామ మహిళా కమిటీ

హుస్నాబాద్, జనవరి 13, ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ మాలపల్లి గ్రామ మహిళా కమిటీ నియామకం జరిగింది. గ్రామ అధ్యక్షులు బత్తుల మల్కికార్జున్ నేతృత్వంలో కమిటీని నియమించారు. మహిళా కమిటీ గ్రామ అధ్యక్షురాలుగా సొల్లు స్వప్నను నియమించారు. ఉపాధ్యక్షులుగా వెన్న శ్రీమతి, ప్రధాన కార్యదర్శిగా పిట్టల మనోజ, కార్యదర్శిగా బత్తుల కవిత, సభ్యులుగా మేడి పద్మ, ప్రచార కార్యదర్శిగా భోజ నగ్మా,నీరటి సంగీత, సొల్లు రమ,కమిటీ సలహాదారులుగా బత్తుల లక్ష్మి,వెన్న స్వర్ణలతలను ఏకగ్రీవంగా నియమించారు. కార్యక్రమానికి హాజరైన మండల అధ్యక్షులు బంక చందు మాట్లాడుతూ రాబోవు కాలంలో దేశంలోనూ తెలంగాణలోనూ ఇందిరమ్మ రాజ్యం తీసుకువచ్చి పేదలకు స్వర్ణయుగం తెస్తామన్నారు.

ఆటలకు కేంద్రంగా గజ్వేల్

ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, జనవరి 13 (ప్రభాతవార్త): గజ్వేల్ పట్టణం ఆటలకు కేంద్రంగా మారిందని, గతంలో ఎన్నడూ లేనివిధంగా 28 ఎకరాల విస్తీర్ణంలో క్రీడలకు సంబంధించి స్టేడియం నిర్మాణం జరుగుతుందని ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం గజ్వేల్ పట్టణంలోని స్పోర్ట్స్ హబ్‌లో ఫ్రెండ్లీ సీనియర్ ఫుట్‌బాల్ క్లబ్స్ మ్యాచ్‌ను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ గజ్వేల్‌లో భవిష్యత్తులో జాతీయ స్థాయిలో క్రీడాకారులు తయారుకావాలని ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో గజ్వేల్ అంతర్జాతీయ క్రీడలకు నిలయంగా మారుతుందన్నారు. కాబట్టి క్రీడాకారులు క్రీడల్లో నైపుణ్యం ప్రదర్శించి మంచి సత్ఫలితాలు సాధించాలని కోరారు. అనంతరం గజ్వేల్ ఫుట్‌బాల్ క్లబ్ వర్సెస్ సదాశివపేట ఫుట్‌బాల్ క్లబ్ మ్యాచ్‌ను ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఆయన వెంట స్థానిక కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, దుర్గాప్రసాద్, గజ్వేల్ ఫుట్‌బాల్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు రవీందర్, ఏఎంసీ డైరెక్టర్ సయ్యద్ మతీన్, అధ్యక్షుడు ఎర్రవాడ నగేష్, బిఆర్ఎస్ పట్టణ యూత్ అధ్యక్షుడు స్వామిచారి, ఎక్బాల్, జిలానీ, అశోక్, ప్రధాన కార్యదర్శి రాంగారి గణేష్, కోశాధికారి గంగాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

వరి చేనులో కాండం తొలుచు పురుగు ఉధృతి

వ్యవసాయాధికారి సబిహ

అక్కన్నపేట, జనవరి 13, ప్రభాతవార్త

వరి చేనులో వారం రోజుల నుంచి కాండం తొలుచుపురుగు ఉధృతి అధికంగా ఉందని మండల వ్యవసాయ విస్తీరణాధికారి సబిహా అన్నారు. పురుగు నివారణకు నారును పీకే వారం రోజుల ముందు రెండు గుంటల నారుమడికి 800గ్రాముల కార్బోసెల్ఫరా 3 గుళికలను చల్లి ఆ మడిలోనే ఇంకే టట్లు చేయాలని రైతులకు ఆమె సూచించారు. శుక్రవారం గొల్లకుంట గ్రామంలో వరిపంట చేలను పరిశీలించి రైతాంగానికి పలు సూచనలు చేశారు. వరిని నాటేసమయంలో రైతులు ప్రధానంగా నారు కొనలను తుంచి నాటాలని చెప్పారు. పిలకలు లేదా దుబ్బుపోసే దశలో కార్బోఫ్యురాని 3జి గుళికలను ఎకరాకు 10కిలోల చొప్పున కార్బన్‌సెహైపోక్లోరైడ్ 50 ఎస్‌పి 2 గ్రాముల లీటర్‌నీటిని కలిపి పిచికారి చేయాల్సి ఉంటుందని చెప్పారు. అంకురం నుండి చిరుపొట్ట దశలో తప్పనిసరిగా ఎకరాకు కార్బన్ హైపోక్లోరైడ్ 4జీ గుళికలు 8 కిలోలు లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 18.5ఎస్‌సి 0.3ఎంఎల్ నీటికి చొప్పున పిచికారీ చేయలని సబిహా రైతాంగానికి సూచించారు. నారుమడిలో ఆశిస్తే మొక్కలు పిలకదశలో ఆశిస్తే పువ్వులు ఎండి చనిపోతాయని రైతులకు వివరించారు.అంకురం నుండి పొట్టదశలో ఆశిస్తే ఈనిన తర్వాత తెల్లకంకులు బయటకు వస్తాయని సబిహా చెప్పారు.

వెదసాగుతో రైతులకు అధికదిగుబడి ..

గొల్లకుంట గ్రామంలో వరిచేలను పరిశీలిస్తున్న వ్యవసాయ విస్తీరణ అధికారి సబిహా

వరి సాగు విషయంలో వెదజల్లే పద్ధతి ద్వార రైతులు అధికదిగుబడిని పొందే అవకాశం ఉందని అక్కన్నపేట మండల వ్యవసాయవిస్తీరణ అధికారి సబిహా రైతులకు అవగాహన కల్పించారు. గొల్లకుంట గ్రామంలో వెదజల్లి సాగు చేస్తున్న రైతు పంట క్షేత్రాన్ని సబిమా పరిశీలించారు.వెదజల్లే పద్ధతి ద్వార ఎకరానికి 10-12కోలోల విత్తనం అవసరం అవుతుందని ఈ సాగువల్ల పందిగుబడి 15.20శాతం ఎక్కువ వస్తుందని చెప్పారు.పంటకు పెట్టుబడి తక్కువగా ఉంటుదని 15రోజుల ముందుగానే వరికోతకు రావడం జరుగుతుందని కూలీల ఖర్చును సైతం అధిగమించే అవకాశం రైతుకు కలుగుతుందని సబిహా రైతాంగానికి సూచించారు.

రైతులు పంటల నమోదు చేసుకోవాలి

రైతాంగం సాగుచేస్తున్న పంటల వివరాలను వెంటనే వ్యవసాయ విస్తీరణ అధికారి సింధుజా వద్ద నమోదు చేసుకవాలని జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్, మండల వ్యవసాయాధికారి భోగేశ్వర్ సూచించారు. ఈ సందర్భంగా వారు అక్కన్నపేట మండలంలోని గండిపల్లి రెవెన్యూపరిధిలోని పంటలను పరిశీలించారు. మక్కజొన్నచేలు, పత్తిసాగు పంటను పరిశీలించారు.

సంస్కృతి సంప్రదాయాలను ముందు తరాలకు తెలియజేయాలి

బిఆర్ఎస్ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు ఎం.డి.ఫక్రొద్దీన్

సిద్దిపేట రూరల్, జనవరి 13, ప్రభాతవార్త : తెలంగాణ సాంస్కృతి, సంప్రదాయాలను ముందు తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఎంతైనా ఉందని జిల్లా బిఆర్ఎస్ మైనార్టీ విభాగం అధ్యక్షులు ఎం.డి.ఫక్రొద్దీన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని 29వ వార్డులో సంక్రాంతి సంబరాల్లో భాగంగా బిఆర్ఎస్ మైనార్టీ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. ముగ్గుల పోటీల్లో మహిళలు, విద్యార్థినిలు ఉత్సాహంతో పాల్గొని పోటా పోటీగా రంగు, రంగుల ముగ్గులువేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముగ్గుల పోటీలు మహిళల్లో దాగి ఉన్న ప్రతిభను సైతం వెలికి తీస్తాయన్నారు. ఇంటి ముందు ముగ్గులు వేయడం తెలంగాణ సాంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పడుతుందన్నారు. అనంతరం ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు, విద్యార్థినిలకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కడవెర్గు రాజనర్సు, మున్సిపల్ వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, కౌన్సిలర్లు అర్షద్, రియాజ్‌లతో పాటు ఎం.డి.జమ్ము, ఎల్.బాలయ్య పాల్గొన్నారు.

చిన్నకోడూరులో...

మండల పరిధిలోని ఇబ్రహీంనగర్‌లో సర్పంచ్ నెమలి సుభాష్ అధ్వర్యంలో శుక్రవారం సంక్రాంతి సంబరాల్లో భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. మొదటి బహుమతి కింద దుబాయ్ శ్రీను రూ.5016, ద్వితీయ బహుమతి జారిగి బిక్షపతిగౌడ్ రూ. 3016, తృతీయ బహుమతి ములకల మల్లేశం రూ.1016, నాల్గో బహుమతి బొప్పా శ్రీను రూ. 516లు అందజేశారు. కార్యక్రమంలో ఎండిఓ శ్రీనివాస్, ఎపిఎం, ఎఎంసి చైర్మన్ ములకల కనకరాజు, ఉప సర్పంచ్ లావణ్య మల్లేశం, గ్రామస్తులు నెమలి మొగులయ్య, మధు, శ్రవణ్, శ్రీనివాస్, యాదగిరి, సీను, అంగన్‌వాడీ టీచర్లు, అశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందిస్తున్న జిల్లా బిఆర్ఎస్ మైనార్టీ విభాగం అధ్యక్షులు ఫక్రొద్దీన్

శ్రీ గోదా రంగనాయకులస్వామి కళ్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు

వైభవంగా శ్రీగోదా రంగనాయకులస్వామి కళ్యాణ మహోత్సవం

వర్గల్, జనవరి 13 (ప్రభాతవార్త): మండలంలోని నాచగిరి శ్రీలక్ష్మీ నృసింహ్మస్వామి దేవస్థానంలో శుక్రవారం శ్రీగోదా రంగనాయకులస్వామి కళ్యాణ మహోత్సవం హీరాబాయమ్మ తోటలో ఆలయ చైర్మన్ హన్మంతరావు, ఈఓ కట్ట సుధాకర్‌రెడ్డిల నేతృత్వంలో వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్దసంఖ్యలో తరలిరావడం జరిగింది. కళ్యాణ మహోత్సవానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేసినట్లు చైర్మన్ హన్మంతరావు, ఈఓ సుధాకర్‌రెడ్డిలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు వెంకటేష్‌గౌడ్, ఆలయ సిబ్బంది సుధాకర్‌గౌడ్, నరేందర్‌గౌడ్, నర్సింలు, స్వర్గీయ కోట అంజయ్య కుంటుంబసభ్యులు, స్వర్గీయ శ్రీపతి విట్టల్ కుటుంబసభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

నేడు అయ్యప్పస్వామి తిరువాభరణ శోభాయాత్ర

-మాజీ ఎంపిపి,దీక్షాపరులు ఆకుల వెంకట్

హుస్నాబాద్, జనవరి 13, ప్రభాతవార్త : మకరసంక్రాంతి పర్వదినం సందర్భంగా అయ్యప్పస్వామి మకరజ్యోతి పురస్కరించుకుని హుస్నాబాద్ పట్టణంలో శనివారం ఉదయం 10.30 నిమిషములకు అయ్యప్పదేవాలయం నుండి పట్టణంలో శోభాయాత్ర నిర్వహించి అయ్యప్ప దేవాలయానికి చేరుకుంటుదని ఆలయ పూజారి పోలోజు భానూమూర్తి,హుస్నాబాద్ మాజీ ఎంపిపి అయ్యప్పదీక్షాపరులు ఆకుల వెంకట్ భక్తులకు సూచించారు.ఈ సందర్భంగా అయ్యప్పస్వామి వారికి స్వర్ణాభరణాలంకరణ, పంచామృత అభిషేకములు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.మధ్యాహ్నం 12.30కి విశేష పూజలతో పాటు 01.15 నిమిషాలకు తీర్థ ప్రసాదములు, అన్నప్రసాదములు (బిక్ష), సాయంత్రం 6.45నికు విశేష హారతుల కార్యమ్రం నిర్వహిస్తున్నామని కార్యక్రమాలకు ప్రాంతవాసులు స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆకుల వెంకట్ విజ్ఞప్తి చేశారు.

ఇళ్లు కూలిపోయిన లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న తహసీల్దార్

లబ్ధిదారులకు చెక్కులను అందజేసిన తహసీల్దార్

దుబ్బాక(భూంపల్లి అక్బర్‌పేట), జనవరి 13, ప్రభాతవార్త : భూంపల్లి అక్బర్‌పేట మండల పరిధిలోని ఎనగుర్తిలో వర్షాల కారణంగా ఇండ్లు కూలిపోయిన బాధిత లబ్దిదారులకు శుక్రవారం తహశీల్దార్ వీరేశం చెక్కులను పంపిణీ చేశారు. గ్రామంలో 10 మందికి రూ.3,200 చొప్పున చెక్కులను అందించారు. పేదలను అదుకోవడానికి సర్కారు ఎంతో కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గుండా శంకర్, ఉప సర్పంచ్ రాజలింగం, వార్డు సభ్యులు, కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటా : ఎమ్మెల్యే

రాయపోల్, జనవరి 13, ప్రభాతవార్త : బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. రాయపోల్ మండలం బిజెపి అనాజిపూర్ గ్రామ బూత్ అధ్యక్షులు నీల తిరుపతి తండ్రి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బాధిత కుటుంబాన్ని పరామర్శించి అంతక్రియల్లో పాల్గొన్నారు. ఆనంతరం బేగంపేట గ్రామంలో తల్లి, కుమారుడు ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసారు.వారి పిల్లల పైచదువులకు సొంత ఖర్చులతో చదివిస్తానని హామి ఇచ్చారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు మాదాసు వెంకట్‌గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు కుమ్మరి నర్సింలు, జిల్లా ఎస్సీ మోర్చ అధ్యక్షులు మంకిడి స్వామి, సీనియర్ నాయకులు రాజాగౌడ్, జిల్లా ఎస్సీ మోర్చ అధికార ప్రతినిధి గజ్వేల్ రాంచంద్రం, ప్రభాకర్‌రెడ్డి,నీల చంద్రం, హరికృష్ణ, నీల స్వామి, వేణు పాల్గొన్నారు.

అనాజిపూర్‌లో అంతక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు

కెసిఆర్ సభతో కదులుతున్న ప్రతిపక్షాల పునాదులు

బిఆర్ఎస్ పార్టీ మండలాల అధ్యక్షులు బెండె మధు, మర్కుక్ కర్ణాకర్‌రెడ్డి, నూనె కుమార్‌యాదవ్

గజ్వేల్, జనవరి 13 (ప్రభాతవార్త):

ఈనెల 18న ఖమ్మంలో జరిగే కెసిఆర్ బహిరంగ సభతో రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలు గల్లంతు కావడం ఖాయమని బిఆర్ఎస్ పార్టీ వివిధ మండలాల అధ్యక్షులు బెండె మధు, మర్కుక్ కర్ణాకర్‌రెడ్డి, నూనె కుమార్‌యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం గజ్వేల్‌లోని సిఎం మినీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కులం, మతం పేరుతో, అబద్దాల డ్రామాలతో పూట గడుపుకునే ప్రతిపక్షాల పునాదులు కదలడం ఖాయమన్నారు. పేదలను దోచుకుంటూ పెద్దలకు పంచిపెడుతూ కార్పొరేట్ వ్యవస్థలకు కొమ్ముకాస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని ప్రజలు గద్దె దించే రోజులు దగ్గర పడ్డాయన్నారు. ఖమ్మం బహిరంగసభకు ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావుకు మరియు భారత రాష్ట్ర సమితి పార్టీకి సంపూర్ణ మద్దతు తెలియజేయడానికి వివిధ రాష్ట్రాలకు చెందిన ముగ్గురు ముఖ్యమంత్రులు, మాజీ ముఖ్యమంత్రులు, వివిధ రాష్ట్రాల అధ్యక్షులు హాజరు కానున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ప్రజలకు అన్ని రంగాల్లో అందిస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శనీయమని కొనియాడారు. భారతదేశాన్ని బంగారు దేశంగా తయారుచేయడానికి సిఎం కెసిఆర్ నడుం బిగించారని, దేశంలో ఉన్నటువంటి ప్రాంతీయ పార్టీలు పూర్తి మద్దతు తెలియజేస్తున్నారని, జాతీయ పార్టీల్లో ఉన్నటువంటి నాయకులు కూడా కెసిఆర్ దేశ రాజకీయాలకు రావాలని స్వాగతిస్తున్నారన్నారు. త్వరలో దేశ వ్యాప్తంగా భారత రాష్ట్ర సమితి పార్టీని పటిష్టపరిచి దేశంలో బిఆర్ఎస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావుల నాయకత్వంలో పనిచేయడానికి తెలంగాణతో పాటు దేశ ప్రజలు ఆసక్తిగా చూస్తున్నారని తెలిపారు. ఇకనైనా ప్రతిపక్ష పార్టీల నాయకులు అనవసర విమర్శలు చేయకుండా అభివృద్ధికి సహకరించాలని డిమాండ్ చేశారు.

మాట్లాడుతున్న బిఆర్ఎస్ వివిధ మండలాల అధ్యక్షులు

నేడు రేపు ముగ్గుల పోటీలు

సిద్దిపేట రూరల్, జనవరి 13, ప్రభాతవార్త : సిద్దిపేట నియోజకవర్గంలోని మహిళలకు సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఫార్మర్ ఫస్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 13, 14 తేదీల్లో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఫౌండేషన్ చైర్మన్ చక్రధర్‌గౌడ్, అరుషికరెడ్డి శుక్రవారం తెలిపారు. సంక్రాంతి పండుగ సంబరాల్లో భాగంగా తమ ఇంటి ముంగిట్లో చుక్కల ముగ్గు వేస్తూ ఒక నిమిషం వీడియోతో పాటు ముగ్గు పూర్తయ్యాక ముగ్గుతో పాటు ఒక సెల్ఫీ ఫోటోను వాట్సాప్ నంబరు 7997707172కు చిరునామాతో పాటు పూర్తి వివరాలను పంపాలన్నారు. అందమైన ముగ్గులు వేసినవారికి ఆకర్షణీయమైన బహుమతులు అందించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలోని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మొదటి బహుమతి రూ.51,111 నగదు, రెండో బహుమతి ఇద్దరికి రూ.25,111 నగదు, మూడో బహుమతిగా పది మందికి రూ.11.111 నగుదు, 20 మందికి రూ.5, 111 నగదుతో పాటు వంద మందికి ప్రోత్సహక బహుమతులు అందించడం జరుగుతుందన్నారు.

మెల్విన్ జోన్స్‌కు ఘన నివాళులు

సిద్దిపేట రూరల్, జనవరి 13, ప్రభాతవార్త: లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడు మెల్విన్ జోన్స్ స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాలు చేపట్టాలని క్లబ్ అధ్యక్షుడు గంప రమేష్ అన్నారు. మెల్విన్‌జోన్స్ జయంతి సందర్భంగా జిల్లాకేంద్రంలోని నర్సాపూర్ చౌరస్తాలోగల ఆయన విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లబ్ ఆధ్వర్యంలో కుల మతాలకు అతీతంగా సేవ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. అనంతరం వివేకానందనగర్ కాలనీలో అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు పలకలు, వాటర్ బాటిల్స్, రంగధాంపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు కింద కూర్చోవడానికి కవర్లను పంపిణీ చేశారు. మున్సిపల్ కార్మికులకు దుస్తులు, అభయజ్యోతి విద్యార్థులకు అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ వినోద్ మోదాని, క్లబ్ ప్రతినిధులు కొమురవెల్లి శేఖర్, రమేష్, జోజి, రామిని భాస్కర్, సురేష్‌కుమార్, నిర్మల, శ్రీనివాస్‌రెడ్డి, కైలాసపతి, సత్యానందం తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి వైస్ ఎంపిపి ఆర్థిక సహాయం

మర్కుక్, జనవరి 13 (ప్రభాతవార్త): మండల పరిధిలోని పాతూరు గ్రామానికి చెందిన చింతల నర్సింలు కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం సాయంత్రం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న వైస్ ఎంపిపి మంద బాల్‌రెడ్డి శుక్రవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. ఆయనతోపాటు బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మల్లేశ్‌ముదిరాజ్, బిసిసెల్ మండల ఉపాధ్యక్షుడు ఉప్పరి కృష్ణ, నాయకులు నర్సింలు, యూత్ నాయకులు గణేష్, నాగరాజు ఉన్నారు.

అన్ని రంగాలలో గజ్వేల్ అభివృద్ధి : వంటేరు

గజ్వేల్, జనవరి 13 (ప్రభాతవార్త): గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధిలో ముందంజలో ఉందని ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం గజ్వేల్ పట్టణంలో నూతనంగా ఏర్పాటుచేసిన బిగ్ బికెట్ బిర్యాని సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గం అన్ని రంగాలలో ముందుకు వెళ్తుందన్నారు. గజ్వేల్ పట్టణంలో బిగ్ బకెట్ బిర్యాని సెంటర్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం బిగ్ బకెట్ బిర్యానీ హోటల్‌లో ప్రత్యేకపూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బిగ్ బకెట్ బిర్యాని సెంటర్ నిర్వాహకులు సూపర్‌వైజర్ మల్లికార్జున్, యాదగిరి, రాజు, కర్ణాకర్‌రెడ్డి, నాగరాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ జకియొద్దీన్, కౌన్సిలర్లు ఉప్పల మెట్టయ్య, అత్తెల్లి శ్రీనివాస్, బొగ్గుల చందు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, యూత్ అధ్యక్షుడు స్వామిచారి, ఏఎంసీ డైరెక్టర్లు మతీన్, శీలసారం ప్రవీణ్, అహ్మద్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు విరాసత్‌అలీ పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

వైస్ ఎంపిపి శ్రీకాంత్‌రెడ్డి

కంటి వెలుగు అవగాహన సదస్సులో మాట్లాడుతున్న శ్రీకాంత్‌రెడ్డి

తొగుట, జనవరి 13, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఈనెల 18 నుంచి వంద రోజుల పాటు నిర్వహించ తలపెట్టిన కంటి వెలుగు ఉచిత క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని వైస్ ఎంపిపి బాసిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని కాన్గల్‌లో శుక్రవారం కంటి వెలుగు కార్యక్రమంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. పరీక్షల అనంతరం అద్దాలు అవసరం ఉన్నవారికి ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మాధవరెడ్డిగారి ప్రేమల చంద్రారెడ్డి, ఉప సర్పంచ్ మల్లయ్య, వార్డు సభ్యులు, అశా కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వరం సిఎం సహాయనిధి

వర్గల్, జనవరి 13 (ప్రభాతవార్త): పేదలకు వైద్య ఖర్చుల నిమిత్తం సిఎం సహాయనిధి పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని వర్గల్ మండల జెడ్‌పిటిసి బాలమల్లుయాదవ్, పిఎసిఎస్ చైర్మన్ ఇర్రి రామకృష్ణారెడ్డి పేర్

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎం.భూపాలరెడ్డి

పేదలకు వరాలు ప్రభుత్వ పథకాలు: ఎమ్మెల్యే

సంగారెడ్డి, జనవరి 13 ప్రభాతవార్త: తెరాస హయాంలోనే అన్ని గ్రామాలు అభివృద్ధి చెందాయని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాలరెడ్డి అన్నారు. శుక్రవారంఖేడ్ మండల పరిధిలోని జీ.హుక్రానా గ్రామంలో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. నూతనంగనా నిర్మించనున్న రూ.20 లక్షలతో గ్రామ పంచాయతీ భవనానికి, రూ.5 లక్షలతో నిర్మించనున్న అంబేద్కర్ భవనానినకి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు.

సీఎం సహాయ నిధి చెక్కుల అందజేత

ఖేడ్ నియోజకవర్గంలోని ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. నారాయణఖేడ్ మండల పరిధిలోని చల్లగిద్ద తండా పంచాయతీకి చెందిన నారా నాయక్ కుమారుడు ఉమ్లనాయక్‌కు గత కొన్ని రో.జులుగా అనార్యోగంతో బాధపడతుండతా సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా రూ.11,000 మంజూరయ్యాయి. ఎమ్మెల్యే చేతుల మీదుగా లబ్ధిదా రులకు అందజేశారు. మండల జడ్పీటీసీ సభ్యులు లక్ష్మిబాయి రవీందర్‌నాయక్, మండల కో ఆప్షన్ సభ్యులు నవాబ్, ఎంపీపీ తనయులు రమేష్ చౌహాన్,బిఆర్ఎస్‌వి నియోజకవర్గ అధ్యక్షులు అంజాగౌడ్, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, అంబేద్కర్ సంఘం సభ్యులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కటుంబ సభ్యులకు ఆర్థిక సాయం

ఆర్థిక సాయన్ని అందజేస్తున్న బంజారా ఉద్యోగులు

సంగారెడ్డి, జనవరి 13 ప్రభాతవార్త: ఆపదలో ఉన్న వారికి ఆదుకోవడమే సేవ లక్ష్యమని ఆల్ ఇండియా బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘ నాయకులు అన్నారు. ఇటీవలే గత కొన్ని రోజుల క్రితం నారాయణఖేడ్ మండలం అబ్బేంద తండాకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు దుప్లా నాయక్ గుండె పోటుతో మరణించాడు. ఆయన కుటుంబానికి బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘం తరపున శుక్రవారం సంఘ సభ్యులు కుటుంబ సభ్యులకు రూ.71 వేల నగదును అందజేశారు.ఏఐబిఈఎస్ఎస్ ఖేడ్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు మేగ్లానాయక్, కె.హరిసింగ్,కె. రాజ్‌కుమార్,గణపతి, మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు కె.శివరాం, రతన్‌సింగ్,నాగల్‌గిద్దా తహశీల్దర్ కిషన్, ఎఎస్ఐ లక్ష్మన్, కల్ఫేర్ ఎ.ఈ. నారాయణనాయక్, బాబునాయక్, గోపాల్, కిషన్‌పవార్, గోవింద్,కె. రవీందర్, లక్ష్మన్, చందర్, వసంత్‌రావు,ఆర్.విఠల్,నర్సింగ్ పాల్గొన్నారు.

చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే

ఝరాసంగం, జనవరి 13, ప్రభాతవార్త: మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన లబ్దిదారులకు శుక్రవారం ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణి చేశారు. మండల కేంద్రమైన ఝరాసంగంతో పాటు మండలంలోని మచ్నూర్, జునేగావ్ గ్రామాలకు చెందిన 5 మంది లబ్దిదారులకు వారి వారి ఇండ్లకు చేరుకుని చెక్కులను అందచేశారు. కార్యక్రమంలో ఆత్మకమిటి చైర్మన్ పెంటారెడ్డి, కేతకి ఆలయ కమిటి చైర్మన్ నీల వెంకటేశంన, బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు బొగ్గుల సంగమేశ్వర్, మండల ప్రధాన కార్యదర్శి నర్సింలుపాటిల్, మాజీ సర్పంచ్ వెంకటేశం, సర్పంచ్ ఫోరం అధ్యక్షులు జగదీశ్వర్, జునేగావ్ సర్పంచన కృష్ణ, మాచ్నూర్ గ్రామ కమిటి అధ్యక్షులు లక్ష్మయ్య, నాయకులు పండరి, ఇజ్రాయిల్ బాబి, అశోక్, ఎజాస్ బాబ, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

పంచాయితీ కార్మికుల బకాయిలు చెల్లించాలి

కంది, జనవరి 13, ప్రభాతవార్త: గ్రామ పంచాయితీలలో పనులు చేస్తున్న కార్మికులకు పడ్డ 2 నెలల బకాయిలను వెంటనే చెల్లించాలని ఎఐటియుసి జిల్లా నాయకులు ఎంఏ ఖాజా డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రమైన కందిలోని మండల పరిషత్ కార్యాలయంలో సూపరిండెంటనకు మెమోరండంను అందచేశారు. ఈ సందర్భంగా ఎంఏ ఖాజా మాట్లాడుతూ పంచాయితీ కార్మికులకు నెల నెల జీతాలు చెల్లించనా ఇంటి నిండా కడుపునిండా భోజనం చేసే అవకాశం లేని తరుణంలో నెలల తరబడి వేతనాలు అందించకుంటే ఆ కుటుంబాలు పస్తులు ఉండాల్సిన దుస్థితి నెలకొంటుందని వాపోయారు. కార్మికులకు అందించాల్సిన కాస్మోటిక్ వస్తువులు సైతం రెగ్యూలర్‌గా అందిండం లేదని విచారం వ్యక్తం చేశారు. సంక్రాంతి పర్వదినాలు కొనసాగుతున్నందున కార్మికుల కుటుంబాలు పస్తులు ఉండకుండా ఉండేందుకు బకాయిలు చెల్లించాలని సూచించారు. కార్యక్రమంలో కార్మికులు జేత కృష్ణ, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

కారముంగిలో పూరిగుడిసె దగ్ధం

పూరి గుడిసె దగ్ధం అయిన దృశ్యం

సంగారెడ్డి, జనవరి 13, ప్రభాతవార్త: మండలంలోని కారముంగి గ్రామంలో ప్రమాదవశాస్తు పూరిగెడిసె దగ్ధం అయిన సంఘటన శుక్రవా రం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన రాథోడ్ లక్ష్మన్‌కు చెందిన పూరి గెడిసె దగ్ధం కావడంతో గుడిసెలో ఉన్న 5వేల రూపాయల నగదు, వంట సామాగ్రి కాలి బూడిదయినాయి. నిరుపేద కుటుంబానికి ప్రభుత్వం చేయుత అందించాలని గ్రామస్థులు, గ్రామ సర్పంచ్ గుండేరావు పాటిల్‌లు అధికారులకు వినతి చేస్తున్నారు.

బాదములతో వేడుకగా పండుగ

హార్వేస్ట్ పండుగను ప్రపంచవ్యాప్తంగా వేడుక చేసుకుంటారు. విభిన్న ప్రాంతాలలో విభిన్న వంటకాలకు అనుగుణంగా ఈ పండుగను వేడుక చేసుకోవడం కనిపిస్తుంటుంది. భారతదేశంలో దాని వైవిధ్యత కారణంగా ఈ పండుగను పలు మార్గాలుగా వేడుక చేస్తుంటారు. బాదములతో మెగ్నీషియం,రాగి డైటరీ ఫైబర్ అధిక ప్రోటీన్‌లు ఉంటాయి. వీటితో పాటుగా రోగనిరోధక శక్తి పెంపొందించే యాంటీ ఆక్సిడెంట్ విటమిన్ ఈ కూడా ఉంది. బాదములలో అన్‌శాచురేటెడ్ ఫ్యాట్ కూడా అధికంగా ఉంది. ఒకరి ఆరోగ్యానికి ఇది చక్కగా తోడ్పడుతుంది. న్యూట్రిషన్ మరియు వెల్‌నెస్ కన్సల్టెంట్ షీలా కృష్ణస్వామి మాట్లాడుతూ మీరు అభిమానించే వారితో చక్కటి అనుబంధం ఏర్పరుచుకోవడానికి మరియు ప్రేమ అనుబంధం, సంరక్షణను చూపడానికి తోడ్పడతాయి.

కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ శరత్

కంటి వెలుగుపై మాక్ డ్రిల్ విజయవంతం

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ శరత్

సంగారెడ్డి బ్యూరో, జనవరి 13, ప్రభాతవార్త:

జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో శుక్రవారం కంటి వెలుగుపై నిర్వహించిన మాక్ డ్రిల్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినట్లు డాక్టర్ ఎ శరత్ తెలిపారు. కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ కంటి వెలుగుకు సంబంధించిన డిమో పరిశీలించారు. ఐదు రకాల టేబుల్లలో ఉండే వారి వివారలు అడిగి తెలుసుకు న్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమంలో జిల్లా అందత్వానికి గురైన అన్ని ప్రాంతాల ప్రజలకు, వారు ఎక్కడ నివసిస్తున్న కంటి వెలుగు కార్యక్రమంలో జిల్లాలో అందత్వానికి గురైన అన్ని ప్రాంతాల ప్రజలకు, వారు ఎక్కడ నివసిస్తున్న, ఏమి చేస్తున్నా, ఏ కంటి సమస్య ఉన్న వారికైన నివారణ మార్గాలకు అత్యున్నత నాణ్యత కలిగిన వైద్యం అందించేలా ఒక్క రూపాయి ఖర్చు లేకుండా అందుబాటులోకి తేవడం లక్ష్యంగా వందరోజుల కంటి వెలుగు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనం తరం వైద్య, ఆరోఘ్య శాఖ కార్యాలయంలో సంబంధిత 69 టీమ్లకు కంటి వెలుగు కిట్లను, ఎంవిఐ తో ధ్రువీకరించిన వాహనాలనను అదనపు కలెక్టర్ రాజర్షి షా అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజర్షి షా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గాయత్రి దేవి, కంటి వెలుగు ప్రోగ్రాం అధికారి, డిప్యూటీ డిఎం హెచ్ఓలు, ప్రోగ్రాం అధికారులు, డాక్టర్లు, డెమో అధికారులు, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, పారామెడికల్ ఆప్తమిక్ అసిస్టెంట్లు, దేలా ఎంటి ఆపరేటర్లు ఇతర వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా జైలును తనిఖీ చేసిన న్యాయమూర్తి

జిల్లా జైలును తనిఖీ చేస్తున్న న్యాయమూర్తి హన్మంత్‌రావు దృశ్యం

కంది, జనవరి 13, ప్రభాతవార్త: మండల కేంద్రమైన కంది పట్టణంలోని జిల్లా జైలును శుక్రవారం జిల్లా న్యాయ సేవాధికార కార్యదర్శి జె హన్మంతరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా న్యాయ సేవాధికారసంస్థ, జిల్లా ప్రధాన న్యాయమూర్తి యస్ శశిధర్‌రెడ్డి సూచనల మేరకు హన్మంతరావు జైలును సందర్శించి జైలు పరిసరాలను పరిశీలించారు. జైలు లోని ఖైధీలతో వారికి అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. ఖైధీలకు అవసరమైన న్యాయ సహాయం అందించేందుకు న్యాయ సేవాధికార సంస్థ సిద్దంగా ఉంటుందని ఖైధీలకు భరోసా కల్పించారు. ఖైధీలకు అందచేస్తున్న భోజనం రుచి చూశారు. జైలు పరిసరాలతో పాటు వంటగది పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని బాధితులకు ఆదేశించారు. కార్యక్రమంలో జైలు సూపరిండెంటన భరత్, డిప్యూటీ జైలర్లు, జవాన్లు, సిబ్బంది ఉన్నారు.

పర్శపల్లిలో చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

జహీరాబాద్ (కోహీర్), జనవరి 13, ప్రభాతవార్త: నియోజకవర్గంలోని కోహీర్ మండలంలోని పర్శపల్లి గ్రామానికి చెందిన కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణి చేశారు. గ్రామంలోని ఇంటింటికి వెళ్లి ఎమ్మెల్యే శుక్రవారం లబ్దిదారులకు చెక్కులు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం పేదల సంక్షేమమే లక్ష్యంగా పెట్టుకుని పాలన చేస్తోందని గుర్తు చేశారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆత్మ కమిటి చైర్మన్ పెంటారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ కోహీర్ మండల అధ్యక్షులు కే నర్సింహులు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ ఆందన మాని టరింగ్ కమిటి సభ్యులు బంరు రామకృష్ణ, పర్శపల్లి సర్పంచ్ బంరు తుల్జమ్మ, నాయకులు ఇజ్రాయిల్ బాబి, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కూలీలకు 6గంటల పని చేయించాలి

-కనీసంగా 6వందలు చెల్లించాలి

కంది, జనవరి 13, ప్రభాతవార్త: మండల కేంద్రమైన కందిలో వ్యవసాయ కూలీల స్థితిగదులపై తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా కమిటి ఆధ్వర్యంలో శుక్రవారం సర్వే నిర్వహించారు. సర్వేలో కూలీలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు కమిటి దృష్టికి వచ్చినట్లు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం నర్సింలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నర్సింలు మాట్లాడుతూ పెరిగిన నిత్యావసర వస్తుల ధరలను దృష్టిలో పెట్టుకుని కూలీలకు రోజుకు 6వందల రూపాయలను చెల్లించాలని డిమాండ్ చేశారు. యాంత్రాలతో పనులు కొనసాగుతున్నందున కూలీలకు నిత్యం పనులు దొరకక వారి కుటుంబాలు పస్తులు ఉండాల్సి వస్తోందని విచారం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షు రాలు సుజాత, పోచమ్మ, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

దుమ్ముతో భేజారవుతున్న రైతులు

పాపన్నపేట, జనవరి 13, ప్రభాతవార్త: మండల పరిధిలోని యూసుఫ్‌పేట, కొత్తపల్లి గ్రామాల మధ్య ప్రధాన రహదారిపై ప్రయాణం సంకటంగా మారింది. గ్రామాల మధ్య వంతెన పనులు నిదానంగా సాగుతుండటంతో అటుగా వెళ్లే ప్రయాణీకులు, రైతులు అవస్థలకు గురికావాల్సి వస్తోంది. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే...మెదక్-బొడ్మట్‌పల్లి ప్రధాన రహదారిపై గతంలో నిర్మించిన వంతెన బీటలు వారడంతో కొత్త వంతెన నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. పనుల నిర్మాణాన్ని కైవశం చేసుకున్న గుత్తేదారు వంతెనను నిర్మించి వంతెనపై మెటల్‌రోడ్డు నిర్మాణాలను అర్ధాంతరంగా ఆగిపోవడంతో అటుగా వెళ్లే వాహనాలతో దుమ్మురేగుతోంది. వాహనాల వెనుక వచ్చే వారు దుమ్ముతో దిగాలు చెందుతున్నారు. మట్టిరోడ్డుపై నీళ్లు చల్లితే దుమ్మురేగదని పలు మార్లు ప్రజలు గుత్తేదారు దృష్టికి తెచ్చినా స్పందించడం లేదని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. వంతెనకు ఇరువైపు వ్యవసాయ పనులు చేసుకుంటున్న రైతులకు రేగుతున్న దుమ్ముతో అవస్థలకు గురవుతున్నా సంబంధిత అధికారులు గుత్తేదారుపై చర్యలు తీసుకోకపోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. వరి పంటల సాగుకు సైతం ఇబ్బందులు పడుతున్నామని, పంట దిగుబడి తగ్గే సూచలను ఉన్నాయని, ఫలితంగా తాము ఆర్థికంగా, మానసికంగా, ఆరోగ్యంగా అవస్థలు పడుతున్నామని, అందుకు అధికా రులు తగు చర్యలు తీసుకుని దుమ్ము రేగకుండా గుత్తేదారుతో పనులు చేయించాలని డిమాండ్ చేస్తున్నారు.

కేతకి ఆలయంలో బాల్కి ఎమ్మెల్యే పూజలు

ఝరాసంగం, జనవరి 13, ప్రభాతవార్త: మండల కేంద్రమైన ఝరాసంగంలోని శ్రీ కేతకిసంగమేశ్వర ఆలయాన్ని శుక్రవారం కర్ణాటకలోని బాల్కి శాసన సభ్యులు ఈశ్వర్ ఖంద్రే దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఈశ్వర్ ఖంద్రే దంపతులు ఆలయ ఆవరణలోని అమృత గుండంలో పాదప్రక్షాళన చేసుకోగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ గర్భగుడిలో జంగములు మంత్రాలు వల్లిస్తుండగా ఎమ్మెల్యే దంతపులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకులు ఎమ్మెల్యే దంపతులకు ఆశీర్వచాలను చేసి తీర్థ ప్రసాదాలు అందచేశారు.

చెక్కులను అందజేసిన తహశీల్దార్

దుబ్బాక(భూంపల్లి అక్బర్‌పేట), జనవరి 13, ప్రభాతవార్త : భూంపల్లి అక్బర్‌పేట మండల పరిధిలోని ఎనగుర్తిలో వర్షాల కారణంగా ఇండ్లు కూలిపోయిన బాధిత లబ్దిదారులకు శుక్రవారం తహశీల్దార్ వీరేశం చెక్కులను పంపిణీ చేశారు. గ్రామంలో 10 మందికి రూ.3,200 చొప్పున చెక్కులను అందించారు. పేదలను అదుకోవడానికి సర్కారు ఎంతో కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గుండా శంకర్, ఉప సర్పంచ్ రాజలింగం, వార్డు సభ్యులు, కార్యదర్శి పాల్గొన్నారు.

ముగ్గుల పోటీల్లో పాల్గొన్న విద్యార్థినీల దృశ్యం

శాంతినికేతన్‌లో ముగ్గుల పోటీలు

సదాశివపేట, జనవరి 13, ప్రభాతవార్త:

పట్టణంలోని శాంతినికేతన్ విద్యాలయంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా శుక్రవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. చిన్నారులు పతంగులు ఎగరవేడం జరిగింది. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల కరస్పాండెంట్ మాలిపటేల్ ప్రభు మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినాన్ని తెలుగు రాష్ట్రాల్లో చాలా ఘనంగా మూడు రోజులు భోగి, మకర, కనుమ పేర్లతో నిర్వహించుకుంటారన్నారు. పండగ రోజు చిన్న పిల్లలు, యువకులు ఎంతో ఉత్సాహంగా గాలిపటాలు ఎగరవేస్తారన్నారు. గాలిపటాలు ఎగరవేసే ముందు తల్లిదండ్రులు కొన్ని సూచనలు ఇవ్వాలని సూచించారు. దాబాపైన ఎక్కువ గాలి వస్తుందని ఎగరవేస్తారు. చక్కటి ముగ్గులు వేసిన విద్యార్థినీలు మీరు ఇళ్ళ ముందు కూడా ఇంతకంటే చక్కని ముగ్గులు వేసి మన సంస్కృతి సంప్రదాయాలను దినదినాభివృద్ధి చెందేలా కృషి చేయాలని అన్నారు. అనంతరం మొదటి బహుమతి శ్రీనిధి, రెండవ బహుమతి మౌనిక, మూడవ బహుమతి వర్ధిని, సీనియర్స్ మొదటి బహుమతి అరిసియాబేగం, రెండవ బహుమతి స్వాతి, మూడవ బహుమతి శ్రీనిధిలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, బంధు మిత్రులందరికి కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

దొడ్ల వెంకట్‌పై జరిగిన దాడిని ఖండించిన ప్రముఖ న్యాయవాది

వెంకట్‌పై జిరిగిన దాడి గురించి మాట్లాడుతున్న దృశ్యం

సదాశివపేట, జనవరి 13, ప్రభాతవార్త:

తెలంగాణ గ్రాడ్యుయేట్స్ రాష్ట్ర అధ్యక్షులు దొడ్ల వెంకట్‌పై జరిగిన దాడిని శుక్రవారం బిజెపి నాయకులు, ప్రముఖ న్యాయవాది దయాకర్‌రెడ్డి వారిని కలిసి పరామర్శించారు. అనంతరం దొడ్ల వెంకట్‌పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. వెంకట్‌పై జరిగిన దాడి బాధాకరం ఇలాంటి దాడులు సహించేది లేదని వెంకట్‌కు నాయొక్క పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. వారి వెంట హరినాథ్‌రెడ్డి, లక్ష్మికాంత్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, బిజెపి నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

పేద ప్రజలు ఆరోగ్యంగా ఉండటమే సిఎం కేసిఆర్ ధ్యేయం : చింతా ప్రభాకర్

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందిస్తున్న చింతా ప్రభాకర్

సదాశివపేట, జనవరి 13, ప్రభాతవార్త:

పట్టణంలోని రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చింతా ప్రభాకర్ క్యాంప్ కార్యాలయంలో సదాశివపేట మండలానికి చెందిన 15మంది లబ్దిదారులకు 5,42,500ల రూపాయల సిఎం రిలిఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. అనంతరం అయన మాట్లాడుతూ పేద ప్రజలు ఆరోగ్యంగా ఉండటమే ముఖ్యమంత్రి కేసిఆర్ దేయన్నారు. ఎక్కడ కూడా నిరుపేదలు బాధపడకుండా వైద్యానికి అయ్యే ఖర్చులు కొంత భాగమైన ప్రభుత్వమే భరించే విధంగా తెలంగాణ ప్రభుత్వం ఎంతో ఆదర్శనీయమన్నారు. చెక్కులు తీసుకున్న లబ్దిదారుల తరపున ముఖ్యమంత్రి కేసిఆర్‌కు, మంత్రి హరీష్‌రావుకు, ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తొంట యాదమ్మ కిష్టయ్య, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ గడీల సుధీర్‌రెడ్డి, సోసైటి చైర్మన్ రత్నాకర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు నవీన్, ఎంపిటిసిలు సునితా సుధాకర్, మాధవరెడ్డి, అహ్మద్, సర్పంచులు లక్ష్మారెడ్డి, సలావుద్దిన్, సంగమేశ్వర్, భానుప్రకాష్, శ్రీహరి, శ్రీనివాస్, ఏసయ్య, సిద్దప్ప, రాజు, విఠల్‌రెడ్డి, మనోహర్, నర్సిములు, మల్లేశం, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వైద్యాధికారిని సన్మానించిన ఎంపీపీ హరికృష్ణ

డీఎంహెచ్‌వోను సన్మానిస్తున్న కల్లూరి హరికృష్ణ

మెదక్, జనవరి13 ప్రభాతవార్త:

మెదక్ జిల్లా ప్రభుత్వ వైద్యాధికారిగా నియమితులై మొదటిసారిగా శివ్వంపేట మండలానికి వచ్చిన జిల్లా వైద్యాధికారి డాక్టర్ చందు నాయక్‌ను జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షులు, శివ్వంపేట మండల పరిషత్ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ సాదరంగా ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మెమెంటోలు కూడా అందజేయడం జరిగింది. ఇది వరకు ఉమ్మడి మెదక్ జిల్లాలో పని చేసి అనుభవం ఉన్న డాక్టర్ చందు నాయక్ జిల్లా వైద్యాధికారిగా ఇక్కడికి రావడం అభినందనీయమని హరికృష్ణ అన్నారు. డీఎంహెచ్‌వో చందు నాయక్ ఆధ్వర్యంలో జిల్లాలో ఉన్న అన్ని గ్రామాల ప్రజలకు విశేష వైద్య సేవలు అందించాల్సిన అవసరం ఉందని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు మరింత నమ్మకం కలిగేలా సూచనలు అందిస్తూ ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం డాక్టర్ చందు నాయక్ మాట్లాడుతూ తనను ఒక అతిథిగా సమావేశానికి పిలిచి పెద్దఎత్తున సన్మానించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. అదేవిధంగా జిల్లా రైతు సమన్వయ సమితి డైరెక్టర్ భానోత్ రవి నాయక్ ఆధ్వర్యంలో గిరిజన సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు కలిసి డీఎంహెచ్‌వోను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, మండల ప్రత్యేకాధికారి నర్సయ్య, ఎంపీడీవో కాసం నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎడ్‌టెక్‌లో ప్రకటనలపై సమగ్ర నివేదిక విడుదల

అడ్వర్టైజింగ్ స్టాండర్డ్స్ కౌన్సిల్ ఆఫ్‌ఇండియా ఎడ్యుకేష్ టెక్నాలజీ సెక్టార్‌లో ప్రకటనలు తల్లిదండ్రులు విద్యార్థులపై చూపే ప్రభావంపై సమగ్ర నివేదికను విడుదల చేసింది. ఎడ్‌టెక్ సెక్టార్ అడ్వర్టైజింగ్‌కు సవాళ్లు అవకాశాలను డీకోడ్ చేయడం ఈ నివేదిక లక్ష్యం. ఈ సందర్భంగా ఎఎస్‌సీఐ జనరల్ సెక్రెటరీ అండ్ సీఈఓ మనీషాకపూర్ మాట్లాడుతూ ఇటీవలికాలంలో ఎడ్‌టెక్ చాలా ముఖ్యమైన రంగంగా ఉద్భ వించిందన్నారు. ఎడ్‌టెక్ కోన్ని ప్రాథమిక మౌలిక సదుపాయాలు, కంటెంట్ సవాళ్లను పరిష్కరించగల సామర్థ్యాన్ని కలిగిఉంద న్నారు. భారతీయ విద్యను విప్లవాత్మకంగా మార్చగలదన్నారు.

క్రికెట్ జట్టుకు జెర్సిలను పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయుడు సంగ్య నాయక్

సంగ్య నాయక్ క్రికెట్ జట్టుకు జెర్సిల పంపిణీ

సంగారెడ్డి, జనవరి 13, ప్రభాతవార్త: క్రీడల్లో మంచి నైపుణ్యం, క్రీడా స్ఫూర్తిని కనబరుస్తూ విజయాలను సాధిస్తూ రాబోయే రోజుల్లో మన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆశాభావం వ్యక్తపరుస్తూ ఇంకా మునుముందు మా మద్దతు ప్రోత్సాహము తప్పకుండా ఉంటాయని తెలియచేస్తూ నేటి సమాజంలో చరవాణి వల్ల పక్కదోవపడుతున్నారని, క్రీడల పట్ల అశ్రద్ధ వహిస్తున్న పిల్లలు, యువకులు ఆటలు ఆడటం అలవర్చుకోవాలని, క్రీడలు ఆడటం వల్ల శారీరక దృఢత్వం, మెరుగు పడమే కాకుండా ఆరోగ్యంగా ఉంటారని ఏకాగ్రత పెరుగుతుందని సూచిస్తు, క్రికెట్ పట్ల సంతోషాన్ని తెలుపుతూ వారిని ప్రత్యేకంగా అభినందించారు. అలాగే పెద్ద తండా గ్రామానికి చెందిన క్రీడాకారులు ఈ సందర్భంగా ఎంతో ఆనందం వ్యక్తం చేస్తూ తమను ఇంతగా ప్రోత్సహిస్తున్నటువంటి సంగ్య నాయక్ కు బంజారా యూత్ సభ్యులు ప్రత్యక కృతజ్ఞతలు తెలిపారు. పెద్దతండా గ్రామ సర్పంచ్ సుగుణ బాయ్, ధర్మ నాయక్, లచ్చ నాయక్, టాప్య నాయక్, రంజ నాయక్ పాల్గొన్నారు.

సర్వే నెంబరు 261 సర్వే పూర్తి చేసిన అధికారులు

అన్నారం సర్వే నెంబర్ 261 గల ప్రభుత్వ భూమి

గుమ్మడిదల, జనవరి 13, ప్రభాతవార్త: గుమ్మడిదల మండలం అన్నారం గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 261లో గల 40 సంవత్సరాలుగా వివాదాస్పందంగా ఉన్న భూమినీ ప్రతిత్యాత్మకంగా తీసుకొని సర్వేను అధికారులు రైతుల సహకారంతో నాలుగు రోజుల్లో శుక్రవారం పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఆర్ఐ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ 261 సర్వే నెంబర్ లోని పూర్తి 588 ఎకరాల భూమిలో సర్వే నిర్వహించినట్లు ఆన్లైన్ రికార్డ్ ద్వారా పూర్తి వివరాలను త్వరలోపై అధికారులు వెల్లడిస్తారని తెలిపారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

పటాన్‌చెరు, జనవరి 13, ప్రభాతవార్త: జిన్నారం గ్రామంలో పుట్టి సత్తయ్య అనారోగ్యంతో నల్తూరు గ్రామం కొర్లకుంట నివాసి నకిర్తి రాజు మరణించడంతో ఆయన కుటుంబానికి జిన్నారం మండలం ఎంపీపీ రవీందర్ గౌడ్ చేతుల మీదుగా 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం శుక్రవారం నాడు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నల్తూర్ ఉప సర్పంచ్ రమేష్, లక్ష్మణ్, పట్నాటి భాస్కర్, సంజీవ, ఎల్లయ్య, యనగంగ్ల నరేందర్, వడ్ల నరేష్, వీరేష్, శ్రీకాంత్, అనిల్, రాజు, దశరథ్, భాస్కర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

దేవాలయాల నిర్మాణాలకు ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించాలి

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్

దేవా